# ప్రసవానికా కోస్తే...

## డాక్టర్ కె.వి. కృష్ణకుమారి

మాజీ హెల్త్ మినిస్టర్, ప్రస్తుతం బాగా పరపతిగల ఎమ్.ఎల్.ఏ రాజేంద్ర ప్రసాద్ ఇల్లు- విలేఖర్లతో - విజిటర్స్‌తో - కళ కళ లాడుతోంది-

**వ**రండాలో - డాక్టర్లూ - ప్రతినిధి బృందాలూ - అసహనంగా కదుల్తున్నారు.

రాజేంద్రప్రసాద్‌కి సి.ఎమ్ లెవల్నుంచీ బాగా పలుకుబడి ఉంది...అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం ఎమ్మెల్యే గానే ఉన్నా... అతి త్వరలో... హెల్త్ మినిస్టరో, హోం మినిస్టరో, అయితీరతాడని... ప్రజలకీ తెలుసూ, అతనికీ తెలుసు.

వరండాలో- డాక్టర్లూ- ప్రతినిధి బృందాలూ- అసహనంగా కదుల్తున్నారు-

రాజేంద్ర ప్రసాద్‌కి సి.ఎమ్ లెవల్నుంచీ బాగా పలుకుబడి వుంది... అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం ఎమ్.ఎల్.ఏగానే వున్నా- అతి త్వరలో- హెల్త్ మినిస్టరో, హోం మినిస్టరో, అయితీరతాడని - ప్రజలకీ తెలుసూ, అతనికీ తెలుసు.

అందుకే - వెన్ను వంగని దర్పంతో, ఒళ్ళు కదిల్చే అవసరం లేని రాజసంలో- సోఫానిండుగా చిద్విలాసంగా కూర్చున్నాడు.

విలేఖర్లు గొంతులు సవరించుకున్నారు.

"రేపో మాపో- ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేట్ ప్రాక్టీస్ బ్యాన్ రాబోతూంది కదా- మాజీ హెల్త్ మినిస్టరుగా - మీ అభిప్రాయం చెప్తారా?"

రాజేంద్రప్రసాద్ నొసలు చిట్లించాడు.

"బ్యాన్ అవసరమనుకుంటున్నారా? లేదనుకుంటున్నారా?" రాజేంద్రప్రసాద్ చిరాగ్గా నవ్వాడు.

"బావున్నాయి మీరడిగే ప్రశ్నలు! ప్రభుత్వ డాక్టర్లకి 'ప్రైవేట్ ప్రాక్టీస్'... వాళ్ళకి అవసరం కావచ్చు- కానీ- ప్రభుత్వ ప్రతినిధిగా - నన్నడిగితే - నేను ఖండితంగా చెప్తున్నాను- అనవసరం! వాళ్ళకది అనవసరం-"

మరో విలేఖరి చొరవగా చూశాడు.

"డాక్టర్లు ప్రైవేట్ ప్రాక్టీస్ లేకపోతే- వాళ్ళు బ్రతకటం కష్టమంటున్నారు. పెరగని జీతాలతో పెరిగే ధరలతో- అవసరాలతో- కేవలం జీతం రాళ్ళతో- సరిపెట్టుకోటం- అసాధ్యమంటున్నారు-"

విలేఖరి వంక అదోలా చూశాడు రాజేంద్రప్రసాద్.

"వాళ్ళలా అడక్క ఇంకేమని అడుగుతారు? తేరగా డబ్బు సంపాదించే అవకాశాల్ని చేతులారా వొదులుకునేటంత మూర్ఖులెవరైనా వుంటారా?"

ఆయన స్టేట్‌మెంట్ నచ్చనట్టు మొహం పెట్టాడు విలేఖరి.


"అవున్నిజమే- బాగా డబ్బు సంపాదన మరిగారు వాళ్ళు! రాయల్‌గా కూర్చుని తింటానికి అన్ని సదుపాయాలూ- కావాలి మరి - అందుకు జీతం రాళ్ళెందుకు సరిపోతాయి? ప్రాణం పొయ్యాల్సిన డాక్టర్లు- ధన సంపాదనే ధ్యేయంగా పెట్టుకో కూడదు. ప్రజాసేవ చెయ్యటానికి డబ్బు- సౌకర్యాలే అవసరం లేదు- స్వచ్ఛందంగా- ఎవరికి వారే- ప్రజాసేవ చెయ్యటానికి ముందుకు రావాలి. నన్నడిగితే- వైద్యం వృత్తి కాదు. కాకూడదు. ప్రభుత్వం ఇన్ని లక్షలు ఖర్చు చేసి డాక్టర్ని తయారు చేస్తోందే- ఎందుకు? ప్రజాసేవ చెయ్యటానిక్కాదూ?- ఇన్నేసివేలు జీతమిస్తోందే ఎందుకు? రోగులకి సేవ చెయ్యటానిక్కాదూ? అత్యాశకి పోకుండా సర్దుకుంటే- వచ్చే జీతంతో మహారాజులా బ్రతకవచ్చు. ఏం! వందలు తెచ్చుకునేవాడు బ్రతకటం లేదూ- వేలకి వేలు తెచ్చుకునే వాడికి ఏం పోయింది?"

"పెరుగుతున్న ధరల్తోబాటు జీతాలు పెరగటం లేదుకదా. ప్రస్తుతం తీసుకుంటున్న జీతాలతో తమవసరాలు మాత్రమే తీరతాయి."

విలేఖరి వంక గుస్సేగా చూశాడాయన.

"ఏం! డాక్టర్ల తరఫున వకాల్తా పుచ్చుకు మాట్లాడుతున్నారు? విశేషమేదైనా వుందా?"

తన ప్రశ్నకందరూ గంభీరంగా వుండటంతో- క్షణాల మీద సర్దుకుని- తెచ్చి పెట్టుకున్న ఆప్యాయతతో గలగలా నవ్వాడాయన.




"మరేమనుకోకండి- జోక్ చేశానంతే- నామటుకునాకు డాక్టర్ల విషయంలో- ఎంత మాత్రం సానుభూతి లేదు. వాళ్ళ బ్యాన్‌ను ఎత్తి వేస్తే బావుంటుందనే ఆలోచన అంతకన్నా లేదు. మీకు తెలుసో, తెలీదో- నేను హెల్త్ మినిస్టరుగా వున్నప్పుడే, డాక్టర్సు ప్రైవేట్ ప్రాక్టీస్ నిషేధించాలన్న నిబంధన పెట్టాను- నేనున్నప్పుడే- అమల్లోకి రావల్సింది..."

తనకి రావల్సిన, దక్కాల్సిన కిరీటమేదో- దక్కకుండా పోయిందన్న బాధ- రేఖామాత్రంగా కన్పిస్తూంటే- మరోవిలేఖరి చురుగ్గా చూశాడు.

"డాక్టర్లు కోర్టుకి వెళుతున్నార్ట..."

ఎమ్.ఎల్.ఏ కటువుగా చూశాడు.

"వెళ్ళనివ్వండి. నష్టపోయేది వాళ్ళే-"

ఏదో చెప్పబోతోన్న రాజేంద్ర ప్రసాద్ మొహం గుమ్మంవంక చూసి అప్రసన్నమైంది.

"డాక్టర్లంతా కట్టకట్టుకుని వచ్చి నట్టున్నారు..."

అసహనంగా చూస్తూన్న రాజేంద్రప్రసాద్ ని విష్‌చేస్తూ చుట్టుముట్టారు డాక్టర్లు.

వాళ్ళని చూడటంతోనే- ఇదివరకటి బింకం సడలినట్లైంది ఎమ్.ఎల్.ఏకి.

"రండి రండి- మేధావులంతా- కట్టకట్టుకు వచ్చారు- కూర్చోండి-"

డాక్టరు కృష్ణ చొరవగా ముందుకొచ్చాడు-

"కూర్చోటానికి రాలేదు సార్- మిమ్మల్ని రిక్వెస్ట్ చేసి సి.యంగారి దగ్గరికి తీసుకు వెళ్ళాలని వచ్చాం-"

డేరింగ్ అండ్ డాషింగ్ నాయకుడిగా పేరు బడ్డ డాక్టరు కృష్ణకి సమాధానం చెప్పలేక తడబడ్డాడు రాజేంద్రప్రసాద్.

ఇబ్బందిగా దిక్కులు చూశాడు.

అప్పటిదాకా తలవంచని రాజసాన్ని వొలకబోశాడు విలేఖర్లముందు.

ఇప్పుడు వాళ్ళంతా అదోలా కుతూహలంగా చూస్తున్నారు. తన్లో తనే సమాధాన పడుతున్నట్టు బింకంగా చూశాడు.

"బావుంది- నేను సి.యం గారి దగ్గరకు రావాలా? మీతోనా?"

డాక్టరు కృష్ణ - ఔనన్నట్టు చూశాడు-

"సార్ - ప్రాక్టీస్ నిషేధించాలని పట్టు బట్టిన వాళ్ళలో- ప్రథములు మీరు. మీకెన్నో మెమొరాండాలు సమర్పించాం. అభ్యర్థనలు కూడా చేశాం- రమ్మని అపాయింట్‌మెంట్ ఇచ్చారంటే-

మా అభ్యర్ధనల్ని అర్ధం చేసుకుని మాతో- సి.యంగారి దగ్గరకి వస్తున్నారని భావిస్తున్నాం-"

మరో డాక్టరు మెత్తగా అన్నాడు.

అప్పటిదాకా అజ్ఞాతంగా వున్న దర్పం బుస్సున పైకి లేచింది-

అంతమంది విలేఖర్ల ముందు, తన ప్రత్యేకతను ప్రత్యేకంగా చూపిస్తున్నారు- డాక్టర్లు.

ఆనందమన్పించినా- తనంతవాడ్నిలా నిలదియ్యటం నచ్చలేదాయనకి. అందుకే బిగిసుకు పోయినట్టు చూశాడు.

"హెల్త్ మినిస్టరుగార్ని కల్సాం- సి.యం గార్ని కల్సాం- మిమ్మల్ని కూడా కల్సాక-"

డాక్టరు సురేంద్రవంక నిదానించి చూశాడు రాజేంద్రప్రసాద్.

"ఊ... కల్సాక!..."

"మా ప్రయత్నాలు మేం చేసుకుంటాం."

ఖండితంగా అంటోన్న మరో డాక్టరు వైఖరి నచ్చనట్టు మొహం పెట్టారు ఎమ్.ఎల్.ఏ గారు.

నర్సింగ్ హోమ్స్‌కిగానీ- వెళ్ళకుండా- ఇంట్లోనే రెస్ట్ తీసుకుంటాం-"

డాక్టరు సురేంద్రకు అడ్డంవస్తూ పౌరుషంగా అన్నాడు మరో డాక్టర్.

"మీరూ- మీ ప్రభుత్వం సూచించినట్టే - ఎటువంటి కేసుకీ అటెండవ్వం- మేమూ చూస్తాం- ఏం జరుగుతుందో-"

డాక్టరు కృష్ణ అతణ్ణే వారిస్తూ రాజేంద్ర ప్రసాద్ వంక తీవ్రంగా చూశాడు.

"చూడండీ- మిమ్మల్ని సందర్భంలో కలవాలని మేమనుకో లేదు. కాకపోతే- నేనూ- నా భార్యా- మీ ఫ్యామిలీ డాక్టర్లంకనుక - ఎన్నో సందర్భాలలో - మిమ్మల్ని ఆదుకున్నాం గనుక- స్నేహపూర్వకంగా మాట్లాడాలనుకున్నాను. డాక్టర్ల విలువ- మీకూ మీ కుటుంబానికీ - బాగా తెల్సు కాబట్టే మా ఫ్రెండ్స్ మీతో. మాట్లాడ దానుకున్నారు- మీరూ- మీ ప్రభుత్వం, ఒప్పుకున్నా ఒప్పుకోక పోయినా- మాకు తెల్సిన పోవటం లేదు-"

ఏదో అనబోతోన్న రాజేంద్రప్రసాద్‌ని కళ్ళతోనే వారించాడు డాక్టరు కృష్ణ.

"డాక్టరుకి గౌరవస్థానం వుంది. ఒక హోదా వుంది. దీన్ని నిలబెట్టుకుంటూ బ్రతకాలి. ఎమర్జెన్సీ కేసులకోసం మీలాంటి వాళ్ళకి ఎప్పుడు పడితే అప్పుడు ట్రీట్‌మెంట్ ఇవ్వటానికి, రావటానికి వెహికిల్సుండాలి. మీలాగా ప్రభుత్వ ఖాతాలోంచి పెట్రోల్‌ని వాడలేం కదా-"

రాజేంద్ర ప్రసాద్ మొహం ఎఱ్ఱబడింది.

"ఐతే- ఐతే ఏమంటారు? వృత్తిని వ్యాపారంగా మార్చమంటారా? ప్రభుత్వాసుపత్రుల్లో వున్న పేషెంట్స్‌ని, క్లినిక్స్‌కి పిలిపించి డబ్బులు- గుంజాలనే అంటారా?

క్లినిక్స్ మూత పడితేనేగానీ పేద ప్రజలకి న్యాయం జరగదు-"

డాక్టరు కృష్ణ ఆవేశంతో ముందుకొచ్చాడు.

"మీరు నాకేదో తెల్సనీ, మేం లేకుండా-


**"ఎమర్జెన్సీ కేసుల కోసం మీలాంటి వాళ్ళకి ఎప్పుడుపడితే అప్పుడు ట్రీట్‌మెంట్ ఇవ్వటానికి, రావటానికి వెహికిల్సుండాలి. మీలాగా ప్రభుత్వ ఖాతాలోంచి పెట్రోల్‌ని వాడలేం కదా..."**

"సార్- డాక్టర్లతో. శత్రుత్వం- కన్నా- సామరస్యంగా- మధ్యేమార్గంగా-"

విలేఖరి సూచనకు ఖస్సుమన్నాడాయన-

"మధ్యమార్గ మేముంది- ప్రాక్టీస్ నిషేధం తప్పని సరేకదా- ప్రభుత్వం నిర్ణయించిందలా- వాళ్ళు కోర్టుద్వారా- సాధించాలను కుంటున్నారు- చూద్దాం- ఏం జరుగుతుందో-"

"జరిగేదేముంది సార్- ప్రభుత్వ నిబంధనల ప్రకారం- హాస్పిటల్స్‌లో, మాపని మేం చేసుకుంటాం. మిగతా సమయాల్లో- క్లినిక్స్‌కిగానీ,




కొన్ని నిజాలను విలేఖర్ల సమక్షంలో- మరోసారి చెప్పటం మా విధిగా అనుకుంటున్నాం- ప్రభుత్వం మా కోసం లక్షలు ఖర్చుపెట్టింది. నిజమే. కానీ- ఊరికే కాదు- మానుంచి ఎంతో ఫలితాన్నాశించి. ప్రాణాలు పొయ్యాల్సిన మాకు, ప్రతీ క్షణం ఇతరుల కోసమే బ్రతకాల్సిన మాకు కనీస సౌకర్యాలమరుతున్నాయనే అనుకుంటున్నారా? మీ అందరి కోసం బ్రతికేమాకు వుండటానికో ఇల్లుండాలి. ఇంటద్దెలు ఆకాశానికంటుతోన్న ఈ రోజుల్లో జీతంలో చాలా భాగం ఇంటద్దెలకే సరి మీ ఇంట్లో క్షణం కూడా గడవదనీ- అందువల్ల సానుభూతితో అర్ధం చేసుకుంటారనీ వచ్చామేగానీ- మిమ్మల్ని అభ్యర్థించటానిక్కాదు- అనవసరంగా... మీచేత మాటలు పడటానిక్కాదు. వృత్తిని వ్యాపారంగా మార్చే ప్రబుద్ధుల్ని శిక్షించండి. మేమూ- ప్రభుత్వంతో- సహకరిస్తాం- అంతేగానీ- ఎంతో విలువైన సమయాన్నీ- ఎందరికో- వినియోగించాల్సిన సమయాన్నీ- ఇంట్లో కూర్చుని వ్యర్థంగా ఖర్చుపెట్టలేం-"

రాజేంద్రప్రసాద్‌కి దగ్గరగా వచ్చి- సూటిగా చూశాడు డాక్టరు కృష్ణ.

"ఎమ్.ఎల్.ఏ గారూ- ఒక్కమాట చెప్పండి. మీ ఇంట్లో ఎవరికి బాగుండక పోయినా- వేళాపాళా లేకుండా మా దుంపతెంచి ట్రీట్‌మెంట్ తీసుకునేవారే. మీ భార్యకోసం మీ అమ్మాయిల కోసం- మీ బంధువుల కోసం మమ్మల్ని వాడుకున్నారేగానీ- మీ అవసరాలకి గవర్నమెంట్ హస్పిటల్‌కి ఏ రోజైనా వెళ్ళారా? ఫీజంటూ ఇచ్చిన పాపాన పోయారా? ఏంమాట్లాడతారండీ మీరు!"

రాజేంద్ర ప్రసాద్‌కి మాటలు కరువయ్యాయి.

"మీనుంచి ఏరోజైనా ఫీజు వసూలు చెయ్యగలిగామా? అలాగే ఫీజు ఇచ్చే శక్తివున్న వాళ్ళనుంచే తీసుకుంటాం - మా బ్రతుకు తెరువుకి- మాస్టేటస్‌కి అది తప్పని సరి.

# మాధురి నిర్ణయం

'1942 ఎ లవ్ స్టోరీ' ఆశించినంత 'ఆర్థిక' విజయాన్ని సాధించలేదు. ముందు ఈ సినిమాలో మాధురీదీక్షిత్ నటించవలసి ఉంది. మాధురీ ఒప్పుకోకపోతే మనీషా కోయిరాలాని తీసుకున్నారు.

అప్పట్లో అంతమంచి ఛాన్స్ వదులుకున్నందుకు అంతా నన్ను చాలా తప్పుచేశావన్నారు. 'ఇప్పుడు ఆ సినిమా పరాజయం పాలయాక చాలా మంచి నిర్ణయమే తీసుకుంది మాధురి అంటున్నారు' అని ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో అంది మాధురి.

అంటే తన నిర్ణయాలెప్పుడూ అంత కరెక్టుగా ఉంటాయని అనడం అన్నమాట!

-మౌర్య.



చెప్పరాని ఎమర్జెన్సీ కేసులకి, నిపుణుల్ని దూరంగా వుండమనటం అమానుషం- చేతులు కట్టుకుని ఇంట్లోనే వుండాలనటం దారుణం! కేసుకి అటెండైనట్టు తెలిస్తే- చర్య తీసుకుంటామని- ప్రకటించటం- అర్ధరహితం! తెలివి తక్కువతనం!"

రాజేంద్రప్రసాద్ మొహమంతా చెమటలు పట్టింది. డాక్టర్ సురేంద్ర- పౌరుషంతో తల విదిలించాడు.

"మాకు కోర్టులున్నాయి. తీర్పు మా పరంగానే వస్తుంది- ఈలోగా కొన్నిరోజులు ఖాళీగా వుంటాం - మా భార్యా పిల్లల్తో గడుపుతాం- మాకూ ఫ్యామిలీలున్నాయి కదండీ-"

ఒక్క కనుసైగతో- డాక్టర్ల బృందం- విసురుగా గుమ్మం దాటింది.

విలేఖర్ల వంక చూడలేక సాలోచనగా వుండిపోయాడు రాజేంద్రప్రసాద్.

◆ ◆ ◆

కాలింగ్ బెల్ అదేపనిగా మోగుతూంటే ఉలిక్కిపడి లేచాడు రాజేంద్ర ప్రసాద్-

అర్ధరాత్రి పన్నెండు దాటింది.

అయోమయంగా చూశాడు-

"ఈ సమయంలో- ఏమిటి? ఎవరొచ్చుంటారు? ఎవరి కేమైవుంటుంది?" మనసు కీడును శంకిస్తూంటే- ఒక్క ఉదుటున లేచాడు-

ఇంట్లో అంతా లైట్లు వెలుగుతున్నాయి.

గుమ్మం ముందు హడావుడి విన్పించింది-

"మామయ్యగారూ- రేఖ- రేఖ పరిస్థితి బాగాలేదు-"

బాణంలా దూసుకొచ్చిన అల్లుడేం చెప్తున్నాడో- అర్థం కాలేదు-

"కాన్పుకి నెల టైముందనుకున్నాం.కదా- వున్నట్టుండి బ్లీడింగ్ స్టార్టైంది- కళ్ళు తేలేస్తోంది-"

రాజేంద్రప్రసాద్ గుండె ఆగినంత పనైంది.

అప్పటికే గుమ్మం ముందు - ఏడ్పులు మొదలయ్యాయి.

కాళ్ళా చేతులా చల్లబడ్డాయి. ఒక్కగానొక్క కూతుర్ని ఆ స్థితిలో చూసేధైర్యం లేదు.

మొదడు మొద్దుబారి సోఫాలో కూర్చుండిపోయాడు..

"...డాక్టర్ పద్మాకృష్ణ- మొదట్నుంచీ చూస్తున్నారు కదా- మామయ్యగారూ- వాళ్ళమీదే ఆశలు పెట్టుకొచ్చా - దయచేసి ఫోన్ చెయ్యండి."

"డాక్టరు పద్మాకృష్ణా-"


రాజేంద్ర ప్రసాద్‌కి ఎక్కడలేని నీర్సం ఆవహించింది.

"బాబుగారూ- అమ్మాయిగారు అదేమో ఐపోతున్నారు బాబూ- భయంగా వుందండీ-"

రాజేంద్ర ప్రసాద్ కళ్ళల్లోంచి నీళ్ళు తిరిగాయి.

పైన ఏ.సి. రూంలో- తన భార్య మగతగా పడుకునుంది. రక్తపోటు ఎక్కువై పక్షవాతంతో మందుల మత్తులో వుంది-

ఆవిడకీ విషయం తెల్సిందంటే ఇప్పుడే



గుండాగి పోతుంది.

ఎంతోమందిపోగా అతికష్టం మీద బ్రతికి బట్ట కట్టిన రేఖంటే ఇద్దరికీ పంచ ప్రాణాలు-

రేఖకి మొదటిసారి గుల్లపువాతమొచ్చి- ఆశలువొదులుకున్న సమయంలో- డాక్టరు పద్మా- డాక్టరు కృష్ణా- దేముళ్ళలా రక్షించారు.

తన ప్రాణాన్నీ, రేఖ ప్రాణాన్నీ రక్షించారు-

ఇప్పుడు ఇప్పుడెలా?

ప్రాక్టీస్ బ్యాన్ విషయంలో డాక్టరు కృష్ణతో తను వ్యవహరించిన తీరు గుర్తుకు వచ్చింది.

డాక్టరు కృష్ణ- తనతో వాదించి- డాక్టర్లతో విసురుగా వెళ్ళిపోయిన దృశ్యం కళ్ళకట్టింది-

రేఖకు డాక్టరు పద్మాకృష్ణంటేనే విపరీతమైన గురీ... నమ్మకం! ఆ నమ్మకం తోనే- నెల నెలా- వరంగల్ నుంచి వచ్చి చూపించుకు వెడుతోంది.

డాక్టర్ల ప్రాక్టీస్ మీద నిషేధం విధించారు. హెల్త్‌మినిష్టర్‌కీ, సి.యంకీ నిషేధం అవసరమని గట్టిగా సిఫారస్ చేసింది తనే.

పేపర్లో ప్రకటనలూ ఇచ్చిందీ తనే!

అది చాలదన్నట్టు సాక్షాత్తూ డాక్టరు కృష్ణతోనే వాదనకు దిగాడు. ఆ రోజు తనకేమైందో- ఏదెయ్యం పూనిందో- తనకే అర్థం కావటం లేదు. విలేఖర్ల ముందు ఏమాత్రం తగ్గకూడదన్న మొండితనంతో తనంతలా విజృంభించాడు. నిజానికి తనంతలా వాదించాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు!

ఇప్పుడెలా? ఏ మొహం పెట్టుకుని ఫోన్ చేస్తాడు?

"మావయ్యగారూ"

అల్లుడి అభ్యర్థనతో విధిలేనట్టు ఫోనందుకున్నాడు-

డాక్టర్ కృష్ణకి ఫోన్ చెయ్యాలంటే ధైర్యం చాలలేదు-

అప్రయత్నంగా నంబర్ తిప్పాడు.

అది అర్చనా నర్సింగ్ హోం ఫోన్ నెంబర్.

"హల్లో - డాక్టర్ బాల్‌రెడ్డిగారా?"

అవతల కంఠం రాజేంద్రప్రసాద్ గొంతు వినటంతోనే అలర్టైంది.

"...అమ్మాయి కండిషనిలా వుంది..."

ముచ్చెమటల్తో చెప్పలేక పోతున్నాడాయన-

"........"

"డాక్టర్‌గారూ- మాట్లాడరేమండీ-"

బలవంతాన గొంతు పెగిలింది-

"సారీ- అమ్మాయి కండిషన్ వింటూంటే ఇక్కడికి తీసుకువస్తే న్యాయం జరుగుతుందో- లేదోననిపిస్తోంది. అందులో ప్రాక్టీస్ బ్యాన్ కదా డాక్టర్సెవ్వరూ అటెండవటం లేదు. ఎమర్జెన్సీ కేసుల్నీ వి.ఐ.పి కేసుల్నీ టేకప్ చెయ్యటం లేదు- సారీ..."

"మరెలాగయ్యా- మొదట్నుంచీ- మీ నర్సింగ్ హోంలో మీ డాక్టర్లకే అలవాటుపడిన వాళ్ళం- ఇప్పుడు ఈ స్థితిలో ఏం చెయ్యాలి-"

అభ్యర్థన కన్నా ఆక్రోశం ఎక్కువగా విన్పించింది-

"డాక్టర్ పద్మాకృష్ణ మొదట్నుంచీ డీల్ చేశారు కదాసార్- మీరేమీ అనుకోకుండా వుంటే కాస్తవాళ్ళని రిక్వెస్ట్ చేస్తారా-"

ఏదో అనబోతూ- అల్లుడిమొహం చూసి ఆగిపోయాడు.

ఏడుపాక్కటే తక్కువగా వుంది.

"ప్లీజ్- మీరు కాంటాక్ట్ చెయ్యండి- వచ్చేస్తున్నాం-"

మొండి ధైర్యంతో లేచాడు రాజేంద్ర ప్రసాద్.

◆ ◆ ◆

రేఖస్థితి చూసి- మొహ మొహాలు చూసుకున్నారు డాక్టర్ బాల్‌రెడ్డి, డాక్టర్ సుశీలా-

"మైగాడ్ యుటెరైన్ రప్చర్. దట్టూ ప్రీవియస్ సెక్షన్-" డాక్టర్స్‌కీ- కాళ్లూ, చేతులూ ఆడటంలేదు-

"డాక్టర్‌గారూ- అమ్మాయి కండిషన్-"

పాలిపోయి- చెమటలు పట్టి- దీనంగా అడుగుతోన్న రాజేంద్రప్రసాద్‌ని ఆ స్థితిలో- ఏనాడూ- ఊహించి వుండని డాక్టర్లకి ఏం చేయాలో అర్థం కాలేదు.

"చెప్పండి డాక్టర్. చాలా సీరియస్ కదూ- డాక్టర్- కృష్ణా వాళ్ళకి ఫోన్ చేశారా?- వాళ్ళొస్తామన్నారా- మా రేఖ బ్రతుకుతుందా?... మళ్ళీ మామూలు మనిషౌతుందా?"

మరోసారి మొహాలు చూసుకున్నారు డాక్టర్లు-

ఇంకా నెర్వస్‌గా ఐపోతోన్న అల్లుడు విధిలేనట్టు- మామగార్ని పట్టుకున్నాడు-

"ప్లీజ్- మీరా గదిలో కూర్చోండి-"

డాక్టరు బాల్‌రెడ్డి- తన ప్రైవేట్ రూంలో- కూర్చోపెట్టి తలుపులు వేసేశాడు-

◆ ◆ ◆


క్షణాలు గడుస్తోన్న కొద్దీ రాజేంద్ర ప్రసాద్‌లో- ఆతృత, ఆరాటం పెరిగి పోతోంది.

రేఖ పరిస్థితి. ఎంత ప్రమాదకరంగా వుందో- చూసే వాళ్ళకీ తెల్సిపోతోంది.

ప్రాణాలు దక్కించుకునే ఛాయలు కన్పించటం లేదు- మరో చోటికి వెళ్ళే వ్యవధి లేదు- ధైర్యంలేదు-

ప్రాక్టీస్ నిషేధం- తన కూతురు ప్రాణానికొచ్చింది.

ముందూ వెనుకా ఆలోచించని- తన మూర్ఖత్వం- డాక్టర్లతో శత్రుత్వాన్ని కొని తెచ్చుకుంది.



# సన్నీ ధైర్యం

సంజయ్‌దత్ జైలు నుంచి ఇప్పట్లో బయటకొచ్చే సూచనలే కనిపించడం లేదు. దాంతో అతనితో చిత్రాల్ని నిర్మిస్తూ సగంలోనో, ప్రారంభంలోనో ఉన్న నిర్మాతలు తమ తమ చిత్రాల్లో హీరోని రీప్లేస్ చేయడానికి ప్రయత్నాలు మొదలెట్టేశారు.

సంజయ్‌తో 'త్రిమూర్తి' చిత్రం తీస్తున్న సుభాష్‌ఘయ్ సన్నీని సంజయ్ పాత్రకు ఎన్నుకున్నాడనేది తాజా వార్త! అయితే 'త్రిమూర్తి'లో షారూఖ్ ఖాన్ కూడా ఉన్నాడు. 'డర్' చిత్రంలో సన్నీని డామినేట్ చేసిన షారూఖ్ ఖాన్‌తో తిరిగి సన్నీ కలిసి నటించేందుకు రెడీ అవడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది.

-మౌర్య.



తన కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుతోన్న డాక్టరు కృష్ణతోనే శత్రుత్వాన్ని పెంచుకుంది.

ఇప్పుడేం చెయ్యాలి?

తనని తనెలా సమర్థించుకోవాలి?

గంటలు గడుస్తున్నాయి.

బైట వాతావరణం- గంభీరంగా- భయంకరంగా కన్పిస్తోంది. ఏ క్షణాన్నైనా డాక్టరు బాల్‌రెడ్డొచ్చి సారీ చెప్పచ్చు-

ప్రాణం లేని రేఖ శవాన్నిఅప్పగించొచ్చు- భగవంతుడా!!!-

రాజేంద్రప్రసాద్‌కి మతి పోయింది.

పెద్దగా ఏడ్వాలన్పిస్తోంది.

"డాక్టరు పద్మాకృష్ణా వాళ్ళొచ్చారా?"

నోరు తెరిచి అల్లుణ్ణి అడగాలంటేనే భయంగా వుంది.

వాళ్ళు రారు. తనకి తెల్సు.

'సాయంకాలాలు- మిరపకాయ బజ్జీ దుకాణాలు పెట్టుకోమ'ని ఎద్దేవా చేశాడు-

డాక్టర్ల రిప్రజెంటేటివ్‌గా ఫోన్ చేసిన డాక్టర్ పద్మతో, తను మాట్లాడిన ధోరణికి- వాళ్ళు ఇక సాయంత్రాలు- పేషెంట్స్‌ని చూడరు-

పై నిబంధన ప్రకారం నర్సింగ్ హోమ్స్‌లో అడుగుపెట్టరు.

ఆశలు వదులుకుని- నిస్సత్తువతో టేబుల్ మీద తల వాల్చుకున్నాడు.

ఎంత సేపైందో తెలియదుగానీ- డాక్టర్ బాల్‌రెడ్డి- తనని లేపుతోంటే, నిస్తేజంగా చూశాడు.

కళ తప్పిన రాజేంద్రప్రసాద్ కళ్ళకి డాక్టరు బాల్‌రెడ్డి రూపం అస్పష్టంగా కన్పిస్తోంది.

"ఐపోయే వుంటుంది. అంతా ఐపోయే వుంటుంది. సర్వనాశనం జరిగిపోయే వుంటుంది."

ఏమడగటానికీ ధైర్యంచాలటం లేదు- రాజేంద్రప్రసాద్ మౌనంగా డాక్టర్‌ని అనుసరించాడు.

థియేటర్ బైట ట్రాలీలో రేఖ రూపం అస్పష్టంగా కన్పిస్తోంది.

ముసుగు వెయ్యలేదే-

మొహం కన్పిస్తూనే వుందే-

తడబడ్తుతూ ముందు కొచ్చాడు.

బ్లడ్ ఒకచేతికి, సెలైన్ మరొక చేతికీ...

తల దగ్గర ఇద్దరు డాక్టర్లూ-

అంటే- అంటే-

అయోమయంగా చూస్తోన్న రాజేంద్రప్రసాద్ చేతిని మృదువుగా నొక్కాడు డాక్టర్ బాల్‌రెడ్డి.

"మీరు అదృష్టవంతులు-"

స్థాణువయ్యాడు రాజేంద్రప్రసాద్-

"అమ్మాయ్ రేఖా--"

కళ్ళు తెరవకుండానే- బరువైన మూలుగు విన్పించింది.

"అమ్మాయి- సేఫ్- బాబుకూడా సేఫ్."

ఏవిటన్నారో అర్థం కావటం లేదు రాజేంద్రప్రసాద్‌కి.

అసలిది కలో నిజమో- కూడా అర్థం కావటం లేదు-

ఎంతో సేపటికి తేరుకున్నాక- డాక్టరు బాల్‌రెడ్డి చేతులందుకుని. కళ్ళకద్దుకో బోతూంటే- మృదువుగా వారించుకున్నాడు డాక్టరు బాల్‌రెడ్డి-

"మీరు కృతజ్ఞతలు చెప్పాల్సింది నాక్కాదు- నిబంధనలకి తిలోదకాలిచ్చి ఓ రెండు నిండు ప్రాణాల్ని కాపాడ్డానికి- సరైన టైంలోవచ్చి ప్రాణభిక్ష పెట్టిన డాక్టరు కృష్ణకీ, డాక్టరు పద్మకీ-"

రాజేంద్రప్రసాద్ గొంతు తడారి పోయింది.

అతి ప్రయత్నం మీద తలెత్తి చూశాడు!

మాస్క్ తీసేసి .తృప్తిగా నిట్టూరుస్తోన్న డాక్టర్ కృష్ణ- హిమాలయాలంతగా- ఎదిగిపోయి-

సాక్షాత్తూ భగవత్స్వరూపంలా కన్పిస్తోంటే?...

కృతజ్ఞతలు చెప్పుకోవటానికూడా అర్హతలేనట్టు- తలదించుకుని- పాదాలంటుకో బోయాడు!

కృష్ణ- చటుక్కున ఆయన భుజాలు పట్టుకున్నాడు-

నిండైన మానవత్వం- కృష్ణ స్పర్శలోంచి విద్యుత్‌లా ప్రవహించి...

నిశ్చేష్టుడై నిలబడి పోయాడు రాజేంద్రప్రసాద్!

★ ★ ★

